# బీఆర్ఎస్ అధినేత స్టిక్కర్, ఫోటోలపై కాంగ్రెస్ నేతల దాడులపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వినతి





**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 10 :**

ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోలేకి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలు ప్రజల మన్ననలు పొందలేక బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలు, స్టిక్లర్లపై దాడులకు పాల్పడుతున్నారని ఉమ్మడి శామీర్‌పేట మండల బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని వ్యవసాయదారుల సేవా సహకార సంఘం, రైతు వేదికలపై కేసీఆర్ చిత్రపటాలు, బొమ్మలు, స్టిక్కర్లు ఉండకూడదంటు, ప్రోటోకాల్ పేరుతో కాంగ్రెస్ గుండాగిరిని గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్‌రావును కలిసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడుచింతలపల్లి రైతు వేదికపై కేసీఆర్ బొమ్మ, శామీర్‌పేట సొసైటీలో కేటీఆర్‌తో ఫోటో, రైతు సంక్షేమానికి కేసీఆర్ చేసిన పనుల స్టిక్కర్లను ఓర్వలేని పరిస్థితికి కాంగ్రెస్ నేతలు దిగజారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్న ప్రజల్లోకి వెళ్లె ముఖం లేక ప్రజల గుండెల్లో ఉన్న కేసీఆర్ ముద్రను చేరిపేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినతి పత్రంతో స్పందించిన హరీశ్‌రావు కాంగ్రెస్ గుండాగిరి ఎప్పటికప్పుడు అడ్డుకోవాల్సిందేనని, ప్రజల పక్షణ పోరాటం చేసి ప్రభుత్వం పని పట్టాల్సిందేనని తెలిపారన్నారు. ఇకపై ఎలాంటి దాడులు, అరాచకాలు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ రామిడి మధుకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు సతీశ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జాము రవి, విష్ణువర్ధన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నాగరాజు, హనుమాన్‌దాస్, నందుగౌడ్, శివవీరప్రసాద్, మురళిగౌడ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భూక్య మురళి నాయక్ కి మంత్రి పదవి రావాలని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు..

**తెలంగాణ వీణ/హైదరాబాద్:**

మహబూబాద్ శాసన సభ్యులు డా. భూక్య మురళి నాయక్ కి మంత్రి పదవి రావాలని హైదరాబాదు జూబ్లీహిల్స్ లోని శ్రీ పెద్దమ్మ తల్లినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పేరుమాండ్ల రాజ్ గౌడ్,నెల్లికుదుర్ మండల ఎంపీపీ జెల్ల వెంకటేష్, పేరుమాండ్ల మల్లేశం, నలమస మధు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు...


అధికారులు పట్టించుకోవటం లేదు.....

జీహెచ్ఎంసీ కమిషనర్ కు ఫిర్యాదుచేశా .... అశోక్ కుమార్

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ పరిధిలోని కుషాయిగూడ హనుమాన్ నగర్ కాలనీలో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని పలు మార్లు సర్కిల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని కాలనీ వాసి కె. అశోక్ కుమార్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం కమలానగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. కాప్రా విలేజ్ సర్వే నెంబరు 322 ,323,354,360 లోని ప్లాటు నెంబరు 23 లో సెట్ బ్యాక్ లేకుండా చేపడుతున్న నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని గత ఏడాది నవంబర్ 30, నుంచి నేటి వరకు పలు మార్లు కాప్రా డిప్యూటీ కమిషనర్ , మహానగర పాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే కాలనీలోని తన ప్లాటు నెంబరు 34 కు అంతరాయం కలిగేలా సెల్ బ్యాక్ లులేకుండా నిబంధనలను వదలి నిర్మాణం చేపట్టడంతో తన ఫ్లాటుకు ఇబ్బందులు కలుగుతున్నాయనీ వెంటనే ప్లాటు నెంబరు 23లో నిర్మిస్తున్న నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాప్రా పట్టణ ప్రణాళికాధికారులు ప్లాటు పార్టీషన్ లేకుండానే అనుమతులు మంజూరు చేశారన్నారు. జీహెచ్ ఏంసీ కమిషనర్ కు ఇక్కడి అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేసినట్లు అశోక్ కుమార్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్లాట్ నెంబరు 23లో చేపడుతున్న అక్రమ నిర్మాణంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.





## ఈ.ఏ.పి.సెట్ ప్రవేశ పరీక్షను పారదర్శకంగా పరీక్షలను నిర్వహించాలి.

బిడి.బి.ఎస్.ఏ రాష్ట్ర

కోఆర్డినేటర్ జంగిలి దర్శన్

**తెలంగాణ వీణ/ఓయూ:**

హైదరాబాద్ జె.ఎన్.టి.యు రెక్టార్, ఈ.ఏ.పి.సెట్ (ఇంజనీరింగ్,అగ్రికల్చర్,పార్మాసి)కో కన్వీనర్ డా. విజయ్ కుమార్ రెడ్డిని డి.బి.ఎస్.ఏ విద్యార్థి సంఘం పక్షాన కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్ మాట్లాడుతూ.. ఈనెల చివరి వారం నుండి ప్రారంభమయ్యే ఈ.ఏ.పి.సెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, పార్మాసి) ప్రవేశ పరీక్ష నిర్వహణలో ఎలాంటి అవకతవకలు లేకుండా తగు జాగ్రత్తలు పాటించి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలి డిమాండ్ చేశాడు.డి.బి.ఎస్.ఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టు విజేందర్ మాట్లాడుతూ.. ఈ.ఏ.పి.సెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, పార్మాసి) ప్రవేశ పరీక్షలో తప్పిదాలు జరకుండా చూడాలని పిలుపునిచ్చాడు. డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కోఆర్డినేటర్ జంగిలి దర్శన్,డి.బి.ఎస్.ఏ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గట్టు విజేందర్,అజయ్, కిరణ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు....

ఆలయంలో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు...

వైభవంగా తిరు కళ్యాణమహోత్సవం ....

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. మారుతీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం 19 వార్షిక బ్రహోత్సవాలను ఐదు రోజుల పాటు జరుగనున్నాయి. మంగళవారం ఏకదాశి రోజుల ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు శనివారం స్వామివారి పళింపుసేవ, ఉత్సవసమాపర్తితో ముగియనున్నట్లు ఆలయ కమిటీ అర్చకులు తెలిపారు. గురువారం స్వామివారికి సుప్రభాతం, సేవాకాలం, శాంతి ఫరము, హోమము, బలిహరణము, పద్మావతి సమేత గోదాదేవి వేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. విష్ణు సహోత్ననామ పారాయణం, స్వామివారి గరుడ వాహన సేవ, తీరువీధి ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుకళ్యాణాన్ని తిలకించేందుకు పరిసర కాలనీల భక్తులు వందలాధిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మౌలాలీ కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ లు పాల్గొన్నారు.






## షెడ్ల నిర్మాణాలకు అనుమతులు ఎక్కడ ?

రెసిడెన్షియల్ జోన్ లో కమర్షియల్ నిర్మాణాలు....

**తెలంగాణవీణ, కాప్రా**

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బారీ షెడ్లు వెలుస్తున్నా అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని ప్రదాన రహదారులకు సమీపంలోనే వెలుస్తున్న షెడ్ల నిర్మాణాలు వెలుస్తున్నాయి. పద్మశాలి టౌన్ షిప్ లో పక్కగా కమర్షియల్ నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకునే నాధుడే కరువైయ్యారు. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ నిర్మాణాలను విచ్చల విడిగా కొనసాగుతున్నా అధికారులు ఏలాంటి చర్యలు చేపట్టడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వెలుస్తున్న షెడ్ల నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణవీణ, కాప్రా**

వివిధ రంగాలలో తెలుగు రాష్ట్రాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన గురువారం సికింద్రాబాద్ లోని తాజ్ మహల్ హొటల్ లో ఘనంగా నిర్వహించారు. 50 సంవత్సరాల తర్వాత జరిగిన ఈ ప్రత్యేక సమావేశంలో ప్రముఖ డాక్టర్లు ,పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, చదివిన స్కూల్ , కాలేజీ గుర్తుకు చేసుకునేందుకు ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికను పూర్వపు విద్యార్థులందరూ గుర్తుగా అందుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మీరంతా కడప పట్టణంలోని శ్రీ రామకృష్ణ పాఠశాల,జూనియర్ కళాశాలలో 1965 - 2005 మధ్య చదివిన పూర్వపు విద్యార్థులు. ఈ సమావేశానికి జీ. ప్రకాష్ రావు, సుజాత, శారద పూర్వ గురువులు హాజరై పూర్వపు విద్యార్థులను ఆశీర్వదించారు. పూర్వ విద్యార్థులను ఎన్ సత్యనారాయణ, షబ్బీర్ హుస్సేన్ షేక్ లు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డాక్టర్ జగదీష్ బాబు డాక్టర్ కొండారెడ్డి కే సంజీవరెడ్డి ఉదయ భాస్కర్ రెడ్డి రఘురాం మూర్తి గోపినాథ్ తోపాటు సుమారు వందమంది ప్రాంతాలలో కడప, కర్నూల్, హైదరాబాద్, విజయవాడ ,వరంగల్ తదితర నగరాలలో స్థిరపడిన ప్రముఖులే, ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతూనే ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భముగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.



## తుంకుంట లో చలివేంద్రం ప్రారంభం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 10 :**

వేసవి తపాన్ని తీర్చి ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకే చలివెంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందని మునిసిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. తుంకుంట మునిసిపల్ పరిధిలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. రోజు రోజుకు పెరుగుతున్న వేడి, వాతావరణంలో మార్పుల కారణంగా ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మునిసిపల్ పరిధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనియర్ రూప, వార్డు ఇంచార్జిలు పాల్గొన్నారు..





